## పిలిస్తే పలికే మల్లయ్యను గెలిపించాలి : శశిధర్‌రెడ్డి

పాలవరం: మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నియోజవర్గ మాజీ ఇంచార్జీ కన్నంతరెడ్డి శశిధర్‌రెడ్డి

అనంతగిరి, నవంబర్ 6: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పిలిస్తే పలికే మల్లయ్యను గెలిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ మా జీ ఇంచార్జి కన్నంతరెడ్డి శశిధర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు మద్దతుగా అనంతగిరి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు పక్కన పెడితే ఆ పార్టీలో ఆరుగురు సీఎంలు ఉన్నారన్నారు. నియోజకవర్గ వృద్ధ నాయకుడు ఎమ్మెల్యే పదవి కోసం ఆరాట పడి, టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్‌ను ఆశ్రయించడాన్ని ఎద్దేవా చేశారు. ఉద్యమ నాయకుడిగా తెలంగాణ కోసం కష్టపడ్డట్లుగా మల్లయ్య యాదవ్ గెలుపును తన భుజాలపై వేసుకున్నానని శశిధర్ రెడ్డి తెలిపారు. గతంలో ఇక్కడ పోటి చేసి ఓడిన పద్మావతి హుజుర్‌నగర్ వెళ్ళారని, అక్కడ ఓడిపోయి మళ్లీ కోదాడకు వచ్చారని అన్నారు. నిలకడ లేని నాయకులు ప్రజలకు అవసరం లేదని చెప్పారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షేమ పథకాలు బంద్

కోదాడ: 28వ వార్డులో మహిళలకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య సతీమణి ఇందిర

కోదాడ, నవంబర్ 6: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇప్పటి వరకు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల బంద్ చేస్తారని చేస్తారని బొల్లం మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిరా అన్నారు. సోవారం మున్సిపాలిటీ పరిధిలోని 8, 21, 27, 28 వార్డుల్లో ఆమె తన కుమార్తె, కోడలితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌కు మద్దతు ఇచ్చి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేస్తే 400 రూపాయలకే గ్యాస్ అర్హత ఉన్న ప్రతి మహిళకు రైతుబంధు, రైతుభీమా పెంపు పింఛన్లు 5000 అందుతాయని పేర్కొన్నారు. వెంపటి మ ధుబాబు కట్టబడిన శ్రీనివాస్‌యాదవ్, రామినేని శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బొల్లం మల్లయ్య గెలుపుతోనే అభివృద్ధి

కోదాడ రూరల్: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని బొల్లం కుమార్తె కావ్య, కోడలు నవత అన్నారు. సోమవారం ప ట్టణ పరిధిలోని తమ్మరలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ను మరోసారి గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. స్థానిక దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీధర్, పట్టణ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు సైదబీ పాల్గొన్నారు.

### 26, 28 వార్డుల్లో ప్రచారం

పట్టణ పరిధిలోని 26, 28 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలం టూ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు, కుక్కడపు బాబు, గడియారం శ్రీనివాస్, ఎస్‌కె ఖాజా భాయ్, సాథిక్, పిట్టల భాగ్య మ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోదాడ: 26వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

తమ్మర: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బొల్లం మల్లయ్యయాదవ్ కూతురు కావ్య, కోడలు నవత

- బీఆర్ఎస్ హయాంలో సమగ్రాభివృద్ధి
- నూతన అనంతగిరి మండలాన్ని అభివృద్ధి చేసుకున్నాం
- ఆశీర్వదిస్తే.. మరింత ప్రజాసేవ చేస్తా
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- బీసీ నేత ఎదుగుదలపై కక్ష గట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చందర్‌రావు
- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన మహిళలు

### పొలిటికల్ టూరిస్టులకు అవకాశం ఇస్తే..

# ఇరవై ఏండ్లు వెనక్కే

అనంతగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

అనంతగిరి, నవంబరు 6: పొలిటికల్ టూరిస్టులకు అవకాశం ఇస్తే ఇరవై ఏండ్లు వెనక్కి వెళ్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు బొజ్జగూడెంతండా, పాలవరం, పాలవరం తం డా, చనుపల్లి, త్రిపురవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలకాయ పెట్టి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. కాంగ్రెస్‌కు రాష్ట్రాన్ని అప్పగిస్తే ప్రజలకు సున్నం రాస్తారని ఎద్దేవా చేశారు. ప్రస్తుత బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నేటివరకు ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉన్నానని చెప్పారు. మండలం ఏర్పాడ్డాక కోట్ల రూపాయలతో ఆర్‌అండ్‌బీ రోడ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, పల్లెల్లో మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. అనంతగిరి మండల కేంద్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చినట్లు తెలిపారు. కొండపై అయ్యప్ప స్వామి దేవాలయానికి వెళ్లేందుకు యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్లను నిర్మించి భక్తులను తీర్చామన్నారు. బీసీ నేత ఎదుగుదలపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చందర్ రావు కక్ష కట్టారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనంతగిరి గ్రామానికి దళితబంధు యూనిట్లు వంద ఇస్తామని, గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. ఐదేండ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి మరోసారి ఆశీర్వదిస్తే మరింత సేవ చేస్తానని అన్నారు. రైతు బంధు ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన ఉత్తమ్ సైతం రైతుబంధు తీసుకుంటున్నాడని, రైతులు పచ్చగా ఉంటే ప్రతి పక్షాలు కండ్లలో నిప్పులు పెట్టుకుంటున్నాయని విమర్శించారు. చుట్టపు చూపుగా వచ్చే ఎమ్మెల్యే కావాలో, 24 గంటలు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మాజీ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి కన్నంతరెడ్డి శశిధర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, మండల రైతుబంధు అధ్యక్షుడు, అనంతగిరి సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, పాలవరం తండా సర్పంచ్ భూక్యా లలిత, ఎంపీటీసీలు మట్టపల్లి సంధ్య సైదులు గౌడ్ , కొత్తా జానకి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జొన్నల గడ్డ శ్రీనివాసరావు మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, విశ్వేశ్వరరావు, హనుమంతు వెంకటేశ్వర్లు ఉన్నారు.

మునుగాల: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొల్లం మల్లయ్యకు భారీ మెజార్టీ రావడం ఖాయమన్నారు. కేసగాని వెంకటేశ్వర్లు, చింతకాయల ఉపేందర్, ఉడుం కృష్ణ, కందిబండ సత్యనారాయణ, కాసర్ల రంగన్న, వల్లపురెడ్డి రామిరెడ్డి, నాగేశ్వరరావు, చింతల శ్రీనివాస్, కొరుట్ల సైదులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

అనంతగిరి: మండలంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మహిళలు హారతులు, పూలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సోమవారం మండలంలో బొల్లం మల్లయ్య ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా యువకులు భారీగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. పల్లెల్లో చిన్న పెద్ద, ఆడ, మగ అనే తేడా లేకుండా డీజే చప్పులు, డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు వేశారు. బాణాసంచా కాల్చుతూ, కోలాటాలతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటామని నినాదాలు చేశారు. ప్రజలతో ఎమ్మెల్యే సెల్ఫీలు దిగారు.

అనంతగిరి: కోలాటలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు

మహిళలతో కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

## మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

రత్నవరం: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ జ్యోతిమధుబాబు

నడిగూడెం, నవంబరు 6: ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అ న్నారు. సోమవారం మండలంలోని రత్నవరంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలిసిన బొల్లం మల్లన్నకు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారాన్ని కార్యకర్తలు విస్తృతంగా చేపట్టారు.

### ముమ్మరంగా ప్రచారం

చిలుకూరు: మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ మల్లన్న గెలుపుకు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. కొండాసైదయ్య, దొడ్డాసురేష్‌బాబు, భట్టు శివాజీనాయక్, తాళ్ళూరి శ్రీను, జానకీరామాచారి, నంద్యాల రామిరెడ్డి, పులగం రవీంద్ర కుమార్, కుర్రా అచ్చయ్య పాల్గొన్నారు.

## తరుగు పేరిట రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

కోదాడ రూరల్, నవంబర్6: తరుగు పేరుతో మిల్లుల యజమానులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అభిలపక్షం నాయకులలు కోరారు. సోమవారం మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గానికి వినతి పత్రం అందించి మాట్లాడారు. బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకయ్య, మెదరమెట్ల వెంకటేశ్వరావు, కొల్లు వెంకటేశ్వర్లు, ముత్యాలు, ఉదయగిరి, బద్దం వెంకట్‌రెడ్డి, నాగభద్రం పాల్గొన్నారు.

## మూడో రోజు మూడు నామినేషన్లు

కోదాడ రూరల్, నవంబర్6: నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సోమవారం మూడో రోజు ముగ్గురు నామినేషన్లు దాఖలుచేశారు. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) అభ్యర్థిగా అంజియాదవ్, ధర్మసమాజ్ పార్టీ నుంచి మెరిగ సైదబాబు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా జి.సుధాకర్‌రెడ్డి నామినేషన్ పత్రాలు ఆర్డీఓకు అందించారు.